వన దేవతలకు తీరొక్క మొక్కులు

వన దేవతల దర్శనానికి ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఒడిశా నుంచి లక్షలాదిగా భక్తులు తరలి వస్తున్నారు. జంపన్న వాగులో పుణ్యస్నానం చేసి సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులకు తీరొక్క మొక్కులు చెల్లిస్తున్నారు. ఆలయ ప్రాంగణం, జంపన్న వాగు వద్ద ముడుపులు కడుతున్నారు. సంతానం కోసం ఊయల, సుమంగళిగా వర్ధిల్లాలని గాజులు మొక్కుగా సమర్పిస్తున్నారు. ఎదురుకోడి, కోడె, చిల్లర నాణేలు, గంట, ఎత్తు బెల్లం(బంగారం), ఒడిబియ్యం, తలనీలాలు, తదితర మొక్కులు చెల్లిస్తున్నారు.

ఎదురుకోడితో మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన భక్తులు

సంతానం కోసం ఊయల కడుతూ..

సుమంగళిగా ఉండాలని గాజులు సమర్పిస్తూ..

ఎత్తుబెల్లంతో తులాభారం

హుండీలో ఒడి బియ్యం

కోడె మొక్కు

తల్లుల చెంత.. తరాల పులకింత..!

వనదేవతల సన్నిధిలో భక్తజనం పులకిస్తోంది.. ఆధ్యాత్మిక లోకంలో తేలియాడుతోంది.. బాలలకు రంగుల ప్రపంచం ముచ్చట గొల్పుతోంది.. యువతలో భక్తిభావం వెల్లువెత్తుతోంది. తల్లుల చెంత కొంత సమయం గడిపేందుకు వృద్ధుల్లో చైతన్యం ఉరకలేస్తోంది.. వయసుతో సంబంధం లేకుండా పసికందు మొదలు వృద్ధుల వరకు అమ్మల దర్శనంతో తన్మయత్వం చెందుతున్నారు. మేడారంలో ఎవరిని చూసినా సమ్మక్క, సారలమ్మల నామస్మరణే.. ఆధ్యాత్మిక చింతనే..

– న్యూస్‌టుడే, మేడారం (డోర్నకల్)

జాతర ప్రత్యేకతలు

- గురువారం మేడారంలోని చిలుకలగుట్ట నుంచి సమ్మక్క తల్లిని గద్దెకు చేర్చారు. ఈ మహాఘట్టాన్ని చూసేందుకు చిలుకలగుట్ట నుంచి గద్దెల వరకు భక్తులు బారులు తీరారు.
- మేడారంలోని గిరిజన మ్యూజియం ఆవరణలో కోయ గిరిజనుల సమ్మేళనం నిర్వహించారు. దాదాపు 30కి పైగా ఇలవేల్పులను ఆయా వంశస్థులు ఒకే చోటుకు చేర్చారు. పగిడలతో ఆదివాసీ నృత్యాలు చేశారు. ఇలవేల్పులకు పూజలు నిర్వహించి సహపంక్తి భోజనాలు చేశారు.
- జంపన్నవాగులో ఒక్కరోజే దాదాపు 20 లక్షల మంది భక్తులు పుణ్యస్నానాలు చేసినట్లు అంచనా.
- వనదేవతలను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దర్శించుకున్నారు. మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవితతో పాటు ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, సత్యవతి రాథోడ్ అమ్మవార్లకు మొక్కులు చెల్లించారు. – ఈనాడు డిజిటల్, జయశంకర్ భూపాలపల్లి

అమ్మల జ్ఞాపిక.. ఆసక్తికరం

మేడారం జాతర గుర్తుగా ప్రముఖులకు అందించే జ్ఞాపికను ఈసారి రాష్ట్ర ప్రభుత్వం విభిన్నంగా రూపొందించింది. గాజుగ్లాస్ ఫ్రేములో సమ్మక్క, సారలమ్మ గద్దెలు, వాటి మీద చెట్టు మొదళ్లకు కట్టిన చీరలతో కూడిన రూపాన్ని తయారు చేశారు. గురువారం సమ్మక్క దర్శనం కోసం వచ్చిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి మంత్రి సీతక్క దీన్ని బహూకరించారు. – న్యూస్‌టుడే, మేడారం (కాజీపేట)

శంఖం ఊదుతున్న సాధువు

హెలికాప్టర్‌లో వెళ్లొద్దామా..

మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర చూసి, తల్లులను దర్శించుకోవడానికి కాజీపేట సెయింట్ గాబ్రియల్ పాఠశాల నుంచి గురువారం హెలికాప్టర్ ద్వారా భక్తులు తరలి వెళ్లారు. హైదరాబాద్ నుంచి కాజీపేటకు చేరుకున్న హెలికాప్టర్ అప్పటికే ఆన్‌లైన్ ద్వారా టికెట్ బుక్ చేసుకున్న ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాలకు చెందినవారిని మేడారానికి తీసుకెళ్లింది. గాలిలోకి ఎగిరిన అనంతరం 15 నిమిషాల్లో మేడారానికి చేరుకున్నట్లు భక్తులు తెలిపారు. ఒక్కొక్కరికి ప్రయాణ ఛార్జీ రూ.28,999. మేడారం అందాలను వీక్షించడానికి రూ.4,800 టికెట్ నిర్ణయించారు. హెలికాప్టర్ రోజుకు కేవలం మూడు నుంచి నాలుగు ట్రిప్పులు మాత్రమే మేడారానికి వెళ్లగలదని తుంబే ఏవియేషన్ అధికారులు తెలిపారు. – న్యూస్‌టుడే, కాజీపేట టౌన్

పసి ప్రాణాలపై పట్టింపేది?

● అరుదైన వ్యాధులకు నిమ్స్‌లో అందని వైద్యం

ఈనాడు, హైదరాబాద్: అరుదైన వ్యాధులతో బాధపడుతున్న చిన్నారుల పరిస్థితి ధైన్యంగా మారుతోంది. జన్యుపరమైన అరుదైన వ్యాధుల చికిత్సల కోసం కేంద్రం నిమ్స్‌ను ఎక్స్‌లెన్స్ సెంటర్‌గా గుర్తించి ఏటా నిధులు విడుదల చేస్తోంది. వీటిని ఖర్చు చేయడంలో నిమ్స్ మీనమేషాలు లెక్కిస్తోంది. సకాలంలో చికిత్స అందక పలువురు ప్రాణాలు విడుస్తున్నారు. పుట్టుకతోనే పలువురు చిన్నారుల జన్యుపరమైన వ్యాధులకు గురవుతుంటారు. సకాలంలో చికిత్స అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాన్ని పెంచే వీలుంటుంది. పాంపే అనే అరుదైన వ్యాధికి చికిత్స నిమిత్తం నిమ్స్‌ను 11 మంది చిన్నారుల ఆశ్రయించగా. సకాలంలో చికిత్స అందక ఇప్పటికే ఆరుగురు కన్నుమూశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఫ్యాబ్రీ, హర్లర్ సిండ్రోమ్, హంటర్ సిండ్రోమ్‌తో పలువురుబాధపడుతూ వస్తుంటారు. వీరికి సకాలంలో చికిత్స అందించకపోతే మృత్యువు కబళిస్తుంది.

కేంద్రం నుంచి నిధులు...

జన్యుపరమైన వ్యాధులకు చికిత్స అందించేందుకు కేంద్రం మంజూరు చేసే నిధులను వినియోగించుకోవడంలో నిమ్స్ వెనుకబడుతోంది. 2022-23లో నిమ్స్‌కు రూ.4.3 కోట్లు విడుదల కాగా... కేవలం రూ.6.2 లక్షలే ఖర్చు చేశారు. 2023-24లో రూ.3 కోట్లు మంజూరు కాగా.. ఇప్పటివరకు వ్యయం చేసింది రూ.27 లక్షలే. ఇతర చికిత్స కేంద్రాలతో పోల్చితే కేవలం 4.53 శాతమేనని కేంద్రం పార్లమెంట్‌లో పేర్కొంది. ఈ విషయంలో దిల్లీ ఎయిమ్స్ 34.64 శాతం వ్యయం చేసి ముందంజలో ఉంది.

చికిత్సకు ఎదురుచూస్తున్న బాధితులు

వ్యాధి పేరు	చిన్నారులు
హర్లర్ సిండ్రోమ్(ఎంపీఎస్-1)	06
పాంపే	05
ఫ్యాబ్రీ	01
హంటర్ సిండ్రోమ్(ఎంపీఎస్ 2)	02

ఆహారకల్తీకి అడ్డుకట్ట

ఈనాడు, హైదరాబాద్: ఆహారకల్తీ నియంత్రణ విభాగం అధికారులను జోన్లకు కేటాయిస్తూ కమిషనర్ రోనాల్డ్‌రాస్ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం ఆరోగ్య విభాగం అదనపు కమిషనర్ కింద ఫుడ్ సెక్యూరిటీ అధికారులు పని చేస్తున్నారు. పూర్తిస్థాయిలో సిబ్బంది ఉన్నా కొన్నేళ్లుగా పని తీరు సరిగా ఉండటం లేదనే ఫిర్యాదులున్నాయి. తనిఖీలు, సేకరించే నమూనాల సంఖ్య తగ్గుతోంది. ఈ నేపథ్యంలో రోనాల్డ్‌రాస్ అధికార వికేంద్రీకరణకు చర్యలు తీసుకున్నారు. ఎఫ్ఎస్ఓలను జోన్లకు కేటాయిస్తూ.. సంబంధిత జోనల్ కమిషనర్ల ఆధ్వర్యంలో రోజువారీ బాధ్యతలను నిర్వర్తించాలని ఆయన ఉత్తర్వు జారీ చేశారు.

PUBLIC NOTICE

The General Public is hereby informed that my client sri P. Ramgopal Reddy, S/o. Mohan Reddy, R/o. H.No. 4-2-1&2, Doctor's colony, Chengcherla village, Boduppal, Medchal-Malkajgiri District, filed a suit in O.S No.242/2022, on the file of the Hon'ble I Addl.District and Sessions Judge: Medchal-Malkajgiri District, against 1. Gudepu Narasing Rao, s/o. Gandaiah, 2. Smt. G. Radha, w/o. Gudepu Narasing Rao, 3. Gudepu Gopi Krishna, s/o. Gudepu Narasing Rao, 4. Gudepu Ramya Krishna, D/o. Gudepu Narasing Rao, 5. Gudepu Chaithanya, s/o. Gudepu Narasing Rao and 6. Gudepu Gayatri, D/o. Gudepu Narasing Rao, R/o. H.No.5-65/1, Edulabad village, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District, for the relief of specific performance against the agreement of sale, Dt:15.04.2019 executed by them in favour of my client, in respect of land in Sy.No.802/A to an extent of Ac.1-23gts, in Sy.No.803/1 to an extent of Ac.0-19 gts, in Sy.No.821/A to an extent of Ac.1-01gts, in Sy.No.822/1 to an extent of Ac.1-7.50gts, in Sy.No.827/3 to an extent of Ac.6-10gts, in Sy.No.892/A to an extent of Ac.5-36gts, the total comes to an extent of Ac.16-16 gts., 50 cents, situated at Edulabad village, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District, Telangana state.

My client states that he came to know that the above said persons are put up the above referred property for sale by suppressing the agreement of sale Dt:15.04.2019, entered with my client.

In view of the lis pending before the Hon'ble court in respect of the property referred above, the public in general are hereby informed that not to deal/transact with the above said property with the above said persons, if anyone do so, my client is not responsible for such transactions and such transactions are not binding upon my client and shall be prosecuted in the above suit.

Sd/- **M. RAM MURTHY,**
advocate,
Off: Plot No.3&13, Srilaxmi nagar colony,
Mansoorabad, Hyderabad-68.
Cell Nos:80195 62633, 77026 42343

రూ.150 కోట్ల అటవీ భూముల హాంఫట్

కుత్బుల్లాపూర్, షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: రిజర్వుడ్ ఫారెస్టు భూములను ప్రైవేటు వెంచర్లలో కలుపుకుని క్రయవిక్రయాలు చేయడంపై నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ తీవ్రంగా పరిగణించింది. ఆ భూముల్లో 22 నిర్మాణాలు గుర్తించి 2022 జూన్ 30న జారీచేసిన నోటీసులపై, తీసుకున్న చర్యలు వివరించాలని జనవరి 12న అటవీ, జీహెచ్ఎంసీ, నీటిపారుదల శాఖలకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.

ఎన్‌ఓసీ లేకుండానే అనుమతులు.. గాజులరామారం సర్వే నంబరు 19లో 471.14 ఎకరాలు, సూరారం సర్వే నంబరు 193లో 596 ఎకరాల విస్తీర్ణంలో రిజర్వు ఫారెస్టు భూములు ఉన్నాయి. ఈ భూములపై అధికారుల నిఘా కొరవడింది. వీటిపై కన్నేసిన కొందరు పక్కన ఉన్న ప్రైవేటు పట్టా భూములు కొని, అటవీ భూములను కొంత కలుపుకుని వెంచర్లు వేశారు. నిబంధనల ప్రకారం అటవీ శాఖ ఎన్‌వోసీ జతచేస్తేనే లేఅవుట్లకు అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది. అది లేకుండానే కొందరు 1974 డిసెంబరు 2న పంచాయతీ అనుమతి పొందిన లేఅవుట్‌ను చూపించి ప్లాట్లను విక్రయించారు. పక్కన ఉన్న అటవీ భూములనూ కలిపేసుకుని విక్రయించి సొమ్ము చేసుకున్నారు.

ఎన్‌జీటీకి ఫిర్యాదుతో కదలిక.. గాజులరామారానికి చెందిన కిరణ్ అనే వ్యక్తి అటవీ భూములను ప్రైవేటు వెంచర్లలో కలుపుకుని విక్రయించినట్లు ఎన్‌జీటీకి ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో 2022 ఏప్రిల్ 27న జీహెచ్ఎంసీ, అటవీ, నీటి పారుదల, రెవెన్యూ, కాలుష్య నియంత్రణ మండలి, హెచ్ఎండీఏ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి సుమారు రూ. 150 కోట్ల విలువచేసే 50 ఎకరాల భూములు అన్యాక్రాంతమైనట్లు గుర్తించారు. ఆయా వెంచర్లలోని ఫారెస్టు భూముల్లో 22 నిర్మాణాలు వెలసినట్లు గుర్తించి 2022 జూన్ 30న యజమానులకు నోటీసులు జారీచేశారు. తర్వాత ఇప్పటి వరకు ఆ నిర్మాణాల విషయమై ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన ఎన్‌జీటీ ఆయా శాఖల అధికారులకు నోటీసులు జారీచేయడం చర్చనీయమవుతోంది.

8 మంది మృతికి కారకుడైన లారీ డ్రైవర్‌కు రెండేళ్ల జైలు

మేడ్చల్: ఎనిమిది మంది మరణానికి కారకుడైన లారీ డ్రైవర్‌కు రెండేళ్ల జైలు, రూ.11వేల జరిమానా విధిస్తూ మేడ్చల్ న్యాయస్థానం గురువారం తీర్పు ఇచ్చింది. అదనపు పీపీ విజయ్‌కుమార్ వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా సదాశివపేట్ పిట్లలకేరికి చెందిన ఇర్ఫాన్ తన సోదరి పెళ్లి 2016 ఆగస్టు 31న కొంపల్లిలో ఉండగా.. అదే రోజు రాత్రి ఓఆర్ఆర్ మీదుగా టవేరాలో స్నేహితులతో వస్తున్నారు. మేడ్చల్ పరిధి సుతారి గూడ అప్పటి తాత్కాలిక టోల్ గేటు టవేరా ఆపారు. అతివేగంగా లారీ టవేరాను వెనక నుంచి బలంగా ఢీ కొట్టగా.. 8 మంది మృతి చెందారు. ఒడిశాకు చెందిన డ్రైవర్ శైలేందర్ పాండేకు మేడ్చల్ 9వ మెట్రోపాలిటన్ న్యాయమూర్తి దిలీప్ నాయక్ తీర్పు ఇచ్చారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUGDGE, LAKKIREDDYPALLI
OS No. 157/2022

1. D.Narayana, S/o Appanna, aged about 60 years, Hindu, R/o Bodireddygari Palli / Pulikunta, Galiveedu (M), Annamaiah Dt. AP, India ...PLAINTIFF

V/s

1. P.Ramanjaneyulu, S/o Krishnaiah, aged about 40 years, Hindu, 2. N.Prasad Reddy, S/o Nagi Reddy, aged about 50 years, Hindu, 3. N.Pulla Reddy, S/o Nagi Reddy, aged about 52 years, Hindu, 4. M. Ganga Raju, S/o Lakshumaiah, aged about 50 years, Hindu, 5. V.Venkataramana, S/o Uthanna, aged about 50 years, Hindu, 6. V.Eswaraiah, S/o Venkataramana, aged about 50 Years, The Defendant No. 1 to 6 are residents of the Bodireddygari Palli Village, H/o Pulikunta Revenue Village of Galiveedu Mandal, Annamaiah Dt. AP, India 7.The Mandal Thahasildar, Galiveedu Mandal, Annamaiah Dt., A.P, India, 8. EORD, Galiveedu Mandal, Annamaiah Dt., A.P, India, 9. The Mandal Development Officer, Galiveedu Mandal, Annamaiah Dist., AP, India, 10. Divisional Panchayathi Officer, Rayachoty Division, Rayachoty Town, City, Mandal, Annamaiah Dt., AP, India, 11. District Panchayathi Officer, Annamaiah District, Rayachoty Town, City, Mandal, Annamaiah District, AP, India, 12. District Collector, Annamaiah District, Rayachoty, AP, India. ..... DEFENDANTS

NOTICE

Where as the Plaintiff filed a suit for partition over the suit schedule property against the defendants. The Notices of the Defendant No. 1,5,6 can not served in Ordinary way of service due to they are at Saudia Country. Hence this proclamation u/o 5 rule 20 of CPC is hereby issued against the defendant number 1, 5 & 6 as they should appear personally or through their advocate on 14.3.2024 at 10.30 AM. Take notice that in default their appearance on 14.3.2024 at 10.30 AM before mentioned the above said suit will be heard and determined in defendant No. 1, 5 & 6 absence.

(By Order of the Court)
V.CHENNA KRISHNAIAH, M.A., B.L.,
Advocate, Lakkireddypalli.

కాలుష్యమంటే లెక్కేలేదు..

వాయు కాలుష్యం ఎంత ఉందో ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి పబ్లిక్‌గార్డెన్ ఎదురుగా ఉన్న పటేల్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన డిజిటల్ సూచిక ఇది. చాలా రోజులుగా ఇది పని చేయడం లేదు. కాలుష్య స్థాయి తెలిస్తే కొందరైనా జాగ్రత్తపడే అవకాశం ఉంటుంది.

శాంతివనం.. దారంతా పచ్చదనం

నందిగామ మండలంలోని కన్హా శాంతివనానికి వేలాదిగా వచ్చే సందర్శకుల కోసం ఏర్పాటు చేసిన పచ్చటి పందిరి ఇది. రెండు కి.మీ.ల మేర ఉంటుంది. థంబర్జియా గ్రాండిఫ్లోర అనే ఈ తీగజాతి మొక్క పాడవుగా అందంగా నీలి రంగులో పెరిగే పూలతో ఆకట్టుకుంటుంది.

ఇదో చెత్త బండి

పోగైన చెత్తను తరలించే వాహనం ఇది. మరమ్మతుకు గురికావడంతో మరో వాహనానికి తగిలించి తీసుకెళ్తున్న ఈ దృశ్యం ట్యాంక్‌బండ్ వద్ద కనిపించింది.

కళ్లలో కారం చల్లి, కత్తులతో పొడిచి

సెకండ్‌హ్యాండ్ కార్ల వ్యాపారి దారుణ హత్య

ఉప్పల్, న్యూస్‌టుడే: కళ్లలో కారం చల్లి.. కత్తులతో పొడిచి ఓ వ్యక్తిని దారుణంగా హత్య చేశారు. ఉప్పల్ పోలీసుల కథనం ప్రకారం.. సికింద్రాబాద్‌కు చెందిన **పుస్తకాల సాయికుమార్**(43) సెకండ్‌హ్యాండ్ కార్ల వ్యాపారి. ఆయన గతంలో చిలుకానగర్ డివిజన్ ఆదర్శ నగర్‌లో ఉండేవారు. బుధవారం రాత్రి ఉప్పల్ వెలుగుగుట్ట ప్రాంతంలో సాయికుమార్‌పై గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన సాయికుమార్‌ను గాంధీకి తరలించగా.. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు.

తల్లీకూతురు పనేనా..?: సాయికుమార్ ఆదర్శనగర్‌లో ఉండే సమయంలో ఓ మహిళతో వివాహేతర సంబంధం ఉన్నట్టుగా తెలిసింది. ఆమె కొంతకాలంగా సాయికుమార్‌ను దూరం పెడుతున్నప్పటికీ అతడు వెంటపడుతున్నాడు. దీంతో అతడ్ని హతం చేసేందుకు కూతురితో కలిసి పథకం వేసినట్లు తెలిసింది. సాయికుమార్‌ను వెలుగుగుట్ట ప్రాంతానికి రప్పించి మరో ఇద్దరితో కలిసి కళ్లలో కారం చల్లి, కత్తులతో పొడిచి దారుణంగా హత్య చేసినట్టుగా సమాచారం.

నిబంధనలకు బ్లడ్‌బ్యాంకులు తిలోదకాలు

9 కేంద్రాలకు డీసీఏ షోకాజ్ నోటీసులు

ఈనాడు, హైదరాబాద్: కొన్ని బ్లడ్ బ్యాంకులు నిబంధనలకు తిలోదకాలు ఇస్తున్నాయని ఔషధ నియంత్రణశాఖ అధికారుల తనిఖీల్లో తేలింది. గురువారం నగరంలోని9 బ్లడ్ బ్యాంకులపై అధికారులు దాడులు చేశారు. నాగోలు ఎక్స్‌రోడ్డులోని శ్రీ బాలాజీ బ్లడ్ బ్యాంకు, చైతన్యపురిలోని నవజీవన్ బ్లడ్ సెంటర్, లక్డికాపూల్‌లోని ఏవీఎస్ బ్లడ్ బ్యాంకు, హిమాయత్‌నగర్‌లోని రుధిర వాలంటరీ బ్లడ్ సెంటర్, సికింద్రాబాద్ ఓల్డ్ లాన్సర్ లైన్‌లోని ఫాతిమా సాయి బ్లడ్ సెంటర్, పుల్లీబౌలి ఎక్స్‌రోడ్డులోని తలసీమియా రక్షిత వాలంటరీ బ్లడ్ బ్యాంకు, మెహిదీపట్నంలోని వివేకానంద బ్లడ్ సెంటర్, బాలానగర్ ఎక్స్‌రోడ్డులోని నందిని బ్లడ్ సెంటర్, ఉప్పల్ ఎక్స్‌రోడ్డులోని ఎంఎస్ ఎన్ బ్లడ్ సెంటర్‌లో ఈ తనిఖీలు నిర్వహించారు. దాతల నుంచి రక్తాన్ని సేకరించిన తర్వాత పరీక్షించేందుకు హెచ్ఐవీ, హెపటైటిస్ బి, సి, మలేరియా కిట్లు అందుబాటులో లేకపోవడం గుర్తించారు. ప్లాస్మా, ప్లేట్‌లెట్లు, ప్యాక్డ్ రెడ్ సెల్స్ సరైన ఉష్ణోగ్రతల వద్ద భద్రపరచడం లేదని అధికారులు తెలిపారు. తనిఖీలు చేసిన 9 బ్లడ్ బ్యాంకులకు షోకాజ్ నోటీసులు ఇచ్చామని డీసీఏ డైరెక్టర్ జనరల్ వి.బి.కమలాసన్‌రెడ్డి తెలిపారు.

ఫైర్, హెల్త్ సేఫ్టీ కోర్సుల్లో శిక్షణ

గోల్నాక: నేషనల్ సెంటర్ ఫర్ ఫైర్, సేఫ్టీ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో.. ఫైర్, హెల్త్ సేఫ్టీ కోర్సుల్లో శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డైరెక్టర్ వెంకట్‌రెడ్డి తెలిపారు. పీజీ డిప్లొమా ఇన్ ఫైర్ సేఫ్టీ ఇంజినీరింగ్, ఫైర్ టెక్నాలజీ, ఇండస్ట్రియల్ సేఫ్టీ, సబ్ ఫైర్ ఆఫీసర్, హెల్త్ శానిటరీ ఇన్‌స్పెక్టర్, డిప్లొమా ఇన్ ఫైర్ సేఫ్టీ ఇంజినీరింగ్‌లో శిక్షణ ఉంటుందన్నారు మార్చి 3 లోపు www.ncttindia.com ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 97014 96748 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

SOUTH INDIAN Bank

ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్: ప్రాంతీయ కార్యాలయం, హైదరాబాద్ నెం. 157/6, మొదటి అంతస్తు, CHAI కాంప్లెక్స్, స్టాఫ్ రోడ్, గన్‌రాక్ ఎన్‌క్లేవ్, సిఖ్ విలేజ్, డైమండ్ పాయింట్, సికింద్రాబాద్ – 500009.

రిఫ: RO-HYD/REC/0434/2023-24 తేది: 22–02–2024

ఇ–చేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) మరియు 9(1) యొక్క నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ–చేలం అమ్మకం ప్రకటన.

1. మెసర్స్ గ్రోవెల్ మెటల్స్, ప్రాతినిధ్యం వహించు దాని మేనేజింగ్ పార్ట్‌నర్, శ్రీ టి.బాబు రావు, ఇం.నెం.2-24-91/1/52, లక్ష్మి నారాయణ నగర్ కాలనీ, ఐడిఎ ఉప్పల్, హైదరాబాద్ పిన్-500039, **మరియు** ఇం.నెం.5-5-323, పి.నెం.266, ప్రశాంత్ నగర్, వనస్థలిపురం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ, పిన్-500070, **మరియు** ప్లాట్ నెం.52, ప్లాట్ నెం.జి1/ఎ, విశ్వప్రియ నెస్ట్, మోహన్ నగర్, కొత్తపేట్, సరూర్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ, పిన్-500035. **2. శ్రీ టి.బాబురావు తండ్రి టి.జనార్దన్,** మేనేజింగ్ పార్ట్‌నర్, మెసర్స్ గ్రోవెల్ మెటల్స్, ఇం.నెం.5-5-323, పి.నెం.266, ప్రశాంత్ నగర్, వనస్థలిపురం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ, పిన్-500070, **3. శ్రీ టి.ప్రవీణ్ కుమార్ తండ్రి టి.బాబురావు, పార్ట్‌నర్, మెసర్స్ గ్రోవెల్ మెటల్స్,** ఇం.నెం.5-5-323, పి.నెం.266, ప్రశాంత్ నగర్, వనస్థలిపురం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ, పిన్ - 500070.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత/ గ్యారంటార్/ న్యాయవారసులకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ డైమండ్ పాయింట్ (సెక్యూర్డు క్రెడిటార్)కు తనఖాపెట్టబడిన, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, (సెక్యూర్డు క్రెడిటార్) యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనపరుచుకోబడిన దిగువ తెలిపిన స్థిరాస్తి, పైన తెలిపిన రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల నుండి ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ డైమండ్ పాయింట్ (సెక్యూర్డు క్రెడిటార్)కు 21-02-2024 నాటికి మెసర్స్ గ్రోవెల్ మెటల్స్ ఖాతాలో **రుణసదుపాయాలకు సంబంధించి రూ.96,60,108.42 (తొంబై ఆరు లక్షల అరవై వేల ఒక వంద ఎనిమిది రూపాయల నలభై రెండు పైసలు మాత్రమే)** పాటు దీనిపై తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు వగైరాలను **రాబట్టుకొనుటకు 30–03–2024న 'ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలానే' స్థితిలో విక్రయించబడును.**

ఆస్తి యజమాని పేరు: శ్రీ టి.బాబురావు

ఆస్తి వివరం: ఎల్.బి.నగర్ ఎస్ఆర్‌బ, 22.05.2015 తేదీనాటి సేల్ డీడ్ నెం.10783/2015లో విపులముగా వివరించబడిన, శ్రీ టి.బాబు రావుకు చెందిన, రంగారెడ్డి జిల్లా, ఎల్‌బినగర్ సర్కిల్ జిహెచ్ఎంసి పరిధిలో, ఎల్‌బి నగర్ మున్సిపాలిటి, ఉప్పల్ మండలం, కొత్తపేట్ గ్రామం, పణిగిరి కాలనీ, బ్లాక్ నెం.6, వార్డ్ నెం.1 వద్ద గల, సర్వే నెం.55లో 157 చ.గజాలు లేదా 131.25 చ.మీటర్లు విస్తీర్ణం, ప్లాట్ నెం.7పై ఇల్లుతో పాటు అందలి అన్ని మెరుగుదలలు యావత్తు మరియు సరిహద్దులు: ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.6, తూర్పు: 25' వెడల్పు రోడ్డు, పడమర: ఖాళీ ప్లాట్.

రిజర్వు ధర:	రూ.48,02,000/– (నలభై ఎనిమిది లక్షల రెండు వేల రూపాయలు మాత్రమే)
ధరావతు (ఇఎండి):	రూ.4,80,200/– (నాలుగు లక్షల ఎనభై వేల రెండు వందల రూపాయలు మాత్రమే)
ధరావతు డిపాజిట్ చేయు తేది	28.03.2024 సా.5.00 గం.కు లేదా అలోగా
బిడ్ పెంపుదల:	రూ.1,00,000/–
వేలం తేది, సమయం:	30–03–2024 మ.12.30 గం.నుండి మ.01.30 గం.వరకు (అమ్మకం ముగిసేంత వరకు 5 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపులతో)
బ్యాంక్‌కు తెల్సిన రుణభారాలు:	లేవు

అమ్మకం యొక్క వివరమైన నియమనిబంధనల కొరకు సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) వెబ్‌పోర్టల్ వెబ్‌సైట్ అనగా **www.southindianbank.com** నందు ఇవ్వబడిన లింక్‌ను చూడండి. వివరాలు **https://bankauctions.in** లో కూడా లభిస్తాయి. ఆస్తి తనిఖీ, ఇ-చేలం నియమనిబంధనలు లేదా బిడ్స్ దాఖలుకు సంబంధించి ఏదేని తదుపరి స్పష్టీకరణ కొరకు సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, నెం.లు 09778495589/ 09000297130 పై సంప్రదించగలరు.

తేది: 22–02–2024 అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ (చీఫ్ మేనేజర్)

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, నా క్లయింట్లు మెసర్స్